# సిరియా రసాయన ఆయుధాల నశింపు కు సహాయ మివ్వనున్న భారత్

డిసెంబర్ 3, 2013

సిరియా లోని రసాయన ఆయుధాలు మరియు వాటికి సంబంధించిన సౌకర్యాలని నశింపు చేయుటకు ద హేగ్ లోని రసాయన ఆయుధాల నిషేధ సంస్థ (ఓ పి సి డబ్ల్యూ) ఏర్పాటు చేసిన ట్రస్ట్ ఫండ్ కు యూఎస్ డాలర్ 1 మిలియన్ ఆర్థిక సహకారం ఇవ్వాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది.

సిరియా రసాయన ఆయుధాల నశింపు కొరకు ఓ పి సి డబ్ల్యూ చేసే వెరిఫికేషన్ పనులలో పాల్గొనేందుకు భారత నిపుణుల సేవలను ఇవ్వటానికి మరియు యుఎన్/ ఓ పి సి డబ్ల్యూ చేసే నశింపు కార్యక్రమములో పాల్గొనే సిబ్బందికి శిక్షణ ఇవ్వటానికి కూడా భారత్ సహాయం అందించనుంది.

రసాయన ఆయుధాల కొన్వెంషన్ (సి డబ్ల్యూ సి) కు భారత్ మొదటి నుంచి స్టేట్ పార్టీ గా వుంది మరియు రసాయన ఆయుధాలు కలిగిన దేశముగా, వాటి నశింపును సి డబ్ల్యూ సి నిర్దేశించిన విధముగా పూర్తి చేసింది.

సిరియా లోని రసాయన ఆయుధాల ను జాగ్రత్త పరిచి వాటి ని నాశనం చెయ్యడంలో మరియు రసాయన ఆయుధాల కొన్వెంషన్ ను సిరియా స్వీకరించటం లో పురోగతిని భారత్ ఆహ్వానిస్తుంది. ప్రపంచ వ్యాప్తముగా రసాయన ఆయుధాల సంపూర్ణ నశింపు మరియు తొలగింపు కు భారత్ నిరంతర మద్దతు ఇస్తుందన్న విషయానికి ఓ పి సి డబ్ల్యూ కు భారత్ ఇప్పుడు చేస్తున్న సహకారము ఒక స్పష్టమైన ఉదాహరణ.